

## సూర్య పత్రిక నూతన సవంత్సర డైరీ ను ఆవిష్కరించిన చైర్మన్ నూకారపు సూర్య ప్రకాష్ రావు


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...




మంగళవారం 31, డిసెంబర్ 2024 | 8 పేజీలు





## ఆంధ్రా పెత్తందారి యూనియన్లతో

# ఒరిగేదేమీ లేదు..

- తెలంగాణకై కొట్లాడింది టియూడబ్ల్యూజే మాత్రమే..
- జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా టియూడబ్ల్యూజే సంఘమే
- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వదిలిపెట్టేది లేదు..
- సభ్యత్వ నమోదు చేసుకోండి... మేమంతా మీతోనే ఉంటాం..
- టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం
- జిల్లా నలుమూలల నుంచి హాజరైన జర్నలిస్టులు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణకై కొట్లాడింది టియూడబ్ల్యూజే మాత్రమేనని, జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా టియూడబ్ల్యూజే సంఘమేనని, రికార్డు స్థాయిలో 20,300పై చిలుకు అక్రిడేషన్లు అందజేసిన ఘనత కూడా టియూడబ్ల్యూజే యూనియన్ కే దక్కుతుందని, కరోనా సమయంలో రూ.7కోట్ల ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా రాష్ట్రంలో దాదాపు 450 జర్నలిస్టుల కుటుంబాల్లో పింఛన్ అందజేసి వెలుగులు నింపామని టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. స్వరాష్ట్రానికై ఆంధ్రా యజమానుల చేతుల్లో నుంచి పెద్ద పదవులను సైతం కాదని బయటి వచ్చి పోరాటం చేశామని, ఆంధ్రా పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదని, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వదిలిపెట్టేది లేదని, సభ్యత్వ నమోదు చేసుకోండి... మేమంతా మీతోనే ఉంటామని అల్లం నాయరణ భరోసా నిచ్చారు.

2లో

# ఫోర్త్ ఎస్టేట్ అంటే పొడుపు కథలు రాయాలా?



- కళ్ళుమూసుకోండి.. కట్టేసుకుంటారు.
- అంతా మనోళ్లే... అనుమతులు ఎందుకు?
- సెట్ బ్యాక్ లేని భవనాలతో సమస్యలు
- అనుమతులు తక్కువ..అక్రమ నిర్మాణాలు ఎక్కువ

తల్లాడ సూర్య మేజర్ న్యూస్ : ఏదైనా ఒక ఇల్లు నిర్మించాలి అంటే ఎన్నో అనుమతులు ఉండాలి.అలాంటి ప్రాసెస్ అంత పేద ప్రజలకు మాత్రమే.అదే బడా బాబులు ఇల్లు నిర్మించాలి అంటే రూల్స్ పాటించనక్కర్లేదు.లక్షల్లో లంచాలు ఇస్తే చాలు ఎంతటి భవనాలను అయిననిర్మించుకోవచ్చు అన్నట్టు ఉంది కొంతమంది అధికారుల తీరు.ఒక ఇల్లు నిర్మించాలి అంటే రాత్రికీ రాత్రి జరిగే పని కాదు.రెండవ కంటికి కనిపించకుండా దాచిపెట్టుకొని,కుటుంబ సభ్యుల సహకారంతోనే నిర్మించేది కాదు.పునాది రాయి నిర్మాణం నుంచి పూర్తయ్యే వరకు అంతా బహిరంగమే అయినా అధికారులకు తెలియకుండా అక్రమ నిర్మాణాలు పూర్తవుతున్నాయంటే వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి అనేది అంత చిక్కని ప్రశ్న.శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మండలాలలో తల్లాడ ఒకటి. ఈ అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రంలో గృహ సముదాయాలు విరివిగా విలుస్తున్నాయి.

2లో

# సమస్యలపై దృష్టి సారించండి

## కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య, (మేజర్ న్యూస్)- ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

2లో


ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ ఎనిక వెంకటేశ్వర్లు-పద్మావతి గార్లు

Professor in Economics | School Assistant

గత 35 సం॥లుగా డిగ్రీ అధ్యాపకులుగా పనిచేసి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, సహచరుల, ఉన్నతాధికారుల, సిబ్బంది యొక్క మన్ననలు పొందిన మా శ్రేయోభిలాషులు, మార్గదర్శి, మా గురువు గారు శ్రీ ఎనిక వెంకటేశ్వర్లు గారు నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న శుభవేళ వారికివే మా హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.

| | | |
|---|---|---|
| డా॥ కె.వి.నారాయణ్<br>డైరెక్టర్ : కేంబ్రిడ్జ్ స్పోకెన్ ఇంగ్లీష్, పాండురంగాపురం, ఖమ్మం. | డా॥ కె.జాల్ అభిజిత్ దేవ్<br>అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్ ఖమ్మం. | వి. రమేష్<br>సాఫ్ట్‌వేర్, ఖమ్మం. |
| డా॥ జి. వెంకట్‌లాల్<br>తెలుగు ఉపన్యాసకులు జంగారెడ్డిగూడెం. | ఎస్. రాజు యాదవ్<br>అడ్వకేట్, సూర్యాపేట్ | కె. సైదులు<br>సీనియర్ అసిస్టెంట్, డైట్, ఖమ్మం. |
| గంటా రాజాకిరణ్<br>రియల్ ఎస్టేట్, ఖమ్మం. | రేగళ్ళ శ్రీనివాస్<br>రిపోర్టర్, సూర్య పేపర్, బోనకల్. | కె. వెంకట రెడ్డి<br>వికాస్ డిగ్రీ కాలేజి, ఖమ్మం. |
| కొండె వెంకన్న<br>సాహితి జూనియర్ కాలేజి, ఖమ్మం. | ఏ. సురేష్<br>కరాటే మాస్టర్, ఖమ్మం. | కల్వల శ్రీనివాస్<br>బిల్డర్, ఖమ్మం. |

# విలువలకు నిలువెత్తు ప్రతిరూపం నేటి దిన పత్రిక సూర్య– సీఐ కరుణాకర్





**అశ్వరావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)–** విలువలకు నిలువెత్తు ప్రతిరూపం నేటి దిన పత్రిక సూర్య అని సీఐ కరుణాకర్ పేర్కొన్నారు. సోమవారం నేటి దిన పత్రిక సూర్య–2025 నూతన క్యాలెండర్ ను అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో సీఐ కరుణాకర్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సిఐ కరుణాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశ నిర్దేశం చేస్తుందన్నారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి యాయతి రాజు, నేటి దినపత్రిక సూర్య ఆర్సి ఇంచార్జ్ సతీష్ బాబు, టౌన్ రిపోర్టర్ సామెల్, హెచ్ఎంటీవీ సతీష్, సాక్షి వాసు, ప్రజా దర్బార్ వీరాంజనేయులు, రాజ్ న్యూస్ ఆంజనేయులు, ఆంధ్రప్రభ కనకారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

## చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలి

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భారత పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను తక్షణమే మంత్రి వర్గం నుండి తొలగించాలని, అతనిపై కేసు నమోదు చేయాలని వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్) ల ఆధ్వర్యంలో ప్ల కార్డులు చేతబూని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు సాయి లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం ముందు ఉంచిన మహా మేధావి, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్రంలోని బిజెపికి గాని ఆ నాయకత్వానికి గాని ఏమాత్రం గౌరవం లేదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించని ఆర్ఎస్ఎస్ కను సైగల్లో బిజెపి ప్రభుత్వం పరిపాలన సాగుతోందని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బిజెపి లు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే రాజ్యాంగం, రాజ్యాంగంను రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పట్ల బిజెపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కులాల పేరుతో, మతాల పేరుతో భారత ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి ఆర్ఎస్ఎస్ లు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై హెూం మంత్రిగా బాధ్యతలలో ఉన్న అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం అభ్యంతరకరమని, తక్షణమే అమీషాను మంత్రి పదవి నుండి భర్త్ రఫ్ చేయాలని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు డి సీతాలక్ష్మి, ఎన్ నీలావతి, యు జ్యోతి, ఎన్ నాగరాజు, కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, చాట్ల శ్రీను, ధనకొండ రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, మచ్చా రమా, సక్కుబాయి,రాధ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవహేళన చేయడమే

## వామపక్షాల జిల్లా నేతలు..బస్టాండు సెంటర్లో నిరసన



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెద్కరును అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెుమ్ శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, తక్షణమే పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల జిల్లా నేతలు డిమాండ్ చేశారు. వామపక్షాల జాతీయ కమిటి పిలుపుమేరకు దేశ వ్యాపితంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండు సెంటరులో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సహాయకార్యదర్శి గౌని నాగేశ్వరరావు, చంద్రన్నవర్గం నాయకులు కందగడ్ల సురేందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ముద్దా బిక్షం, మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజ్యాంగంపట్ల గౌరవం లేదని, రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి ఆంతర్యం అమితాషా వ్యాఖ్యలతో బహిర్గతమైందన్నారు. అంబేద్కర్, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. అమితాషా వ్యాఖ్యలపై స్పందించాల్సిన ప్రధాని తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల నాయకులు కంచర్ల జమలయ్య, ఏజే రమేష్, భూక్యా శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, ఎస్కె ఫహీమ్, యూసుఫ్, రేపాకులా శ్రీనివాస్, ధర్మరాజు, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, హరికృష్ణ, ఖయూమ్, ఉమర్, మోకాళ్ళ రమేష్, వీరభద్రం, వీరన్న, కుంజా కృష్ణ, రెడ్డి, లక్ష్మి, ఉప్పరబోయిన రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఉమ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

## పాల్గొన్న తెదేపా జిల్లా నాయకులు అరెం రామయ్య

## జనవరి 11న కాకర్లలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలొ తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. జూలూరుపాడు గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును తెదేపా జిల్లా నాయకులు అరెం రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో పలువురికి పార్టీ సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ మండలం పరిధిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని, సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని తెలిపారు. మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ ను జనవరి 11వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆరెం రామయ్య పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో కార్యక్రమంలో చలమల గోవిందు, మోతుకూరి నరేష్, రోకటి నర్సింహారావు, చావా వెంకటేశ్వర్లు, పొదిల రామారావు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ కాలనిలో సమస్యలను పరిష్కరించండి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర ని టిఈఈ 1104 యూనియన్ తరపున పలు సమస్యల మీద సోమవారం వినతి పత్రం అందజేసారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏడవ దశలో పి ఎల్ ఎఫ్ కార్మికులకు ఇవ్వవలసిందిగా కోరారు. కేటీపీఎస్ కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, ఆర్టిజన్ కార్మికులకు స్టిచ్చింగ్ చార్జెస్ ఇవ్వవలసిందిగా కోరారు. చీఫ్ ఇంజనీర్ ని కలిసిన వారిలో జెన్కో అధ్యక్షులు కేశబోయిన కోటేశ్వరరావు, రీజనల్ అధ్యక్షుడు యాకుబ్,రీజినల్ సెక్రటరీ కంటే రాజేంద్ర, జెన్కో ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి రమేష్, ఆర్టిజన్ సోదరులు తదితరులు ఉన్నారు.

# జెన్‌కోలో ఉద్యోగాలు భర్తీ చెయ్యాలి

## సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయి 3నెలలు అవుతున్నా జరగని నియామకాలు

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ జేన్‌కో లో అసిస్టెంట్ ఇంజనీర్,కెమిస్ట్ ల నియామకాలు వెంటనే భర్తీ చెయ్యాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో జెన్ కోలో 339 అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ),60 కెమిస్ట్ ఉద్యోగాల కోసం 2023 అక్టోబర్ లో నోటిఫికేషన్ విడుదల చేసి,మూడు సార్లు జాప్యం అనంతరం గత జూలై 14న రాత పరీక్ష నిర్వహించి,గత సెప్టెంబర్ 4వ తేదీన ఫలితాలు ప్రకటించి అనంతరం సెప్టెంబర్ 18వ తేదీ నుంచి 21వ తేది దాకా సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కూడా చేయడం జరిగిందని, అసలు దృవపత్రాలు కూడా అధికారులు తీసుకోవడం జరిగిందని అన్నారు. చాలా మంది అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు,వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు వదులుకొని ఆయా సంస్థల నుండి నిరభ్యంతర పత్రాలు కూడా సమర్పించారని తెలిపారు. నియామక ప్రక్రియ వెను వెంటనే జరగాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యంతో మూడు నెలలుగా అభ్యర్థులు విద్యుత్ సౌధ తో పాటు సచివాలయం చుట్టూ తిరుగుతూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పుడిపుడే కొత్త యూనిట్లలో విద్యుత్ ఉత్పదన ప్రక్రియ కూడా ప్రారంభమైందని కొత్తగా ఉద్యోగుల అవసరం ఉండగా నియామక ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అభ్యర్థులు ఇప్పటికీ జెన్ కో సీఎండీ ని ఐదు సార్లు,ఉప ముఖ్యమంత్రిని మూడుసార్లు కలిసినా ప్రయోజనం లేదని విచారణ వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి

## చంద్రుగొండ అఖిలపక్షం నాయకులు డిమాండ్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పార్లమెంటులో అమీషా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అఖిలపక్ష నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై తప్పుడు కూతలు కూసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా వల్ల దేశంలో రాజ్యాంగానికి, ప్రజలకు, ప్రమాదం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై దురుసుగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత దేశంలో మెజార్టీ హిందూ మతం పేరుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం హిందూయిజం పేరుతో మైనార్టీలపై, ఆదివాసీలపై, దళితులపై, దాడులు చేస్తూ దేశాన్ని మతం పేరుతో గొడవలు సృష్టిస్తూ పాలన కొనసాగిస్తున్నారని. ఇది ముమ్మాటికి దేశద్రోహమే అన్నారు. దేశ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని వర్గాలవారు కలిసిమెలిసి ఉంటుంటే, మతాల మధ్య, కులాల మధ్య, విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సాక్షిగా గద్దెనెక్కి, మనుమాదం తలకెక్కిన అమీషా దేశాన్ని రాజ్యాంగాన్ని అభాష్పాలు చేస్తున్నారని. కావున ఆయనను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని. అలాగే పార్లమెంట్ లో అంబేద్కర్ కు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎస్.కె ఉమర్, పెద్దిని వేణు, గోవిందరెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, ఐలూరి రామిరెడ్డి, వరికుటి వెంకటరావు, అన్వర్, ఇమ్రాన్,బొర్రా సురేష్,బడుగు కృష్ణవేణి, రుక్మిణి, పుల్లయ్య, ఓసిమ్, పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు- ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలో కోడిపందాలు నిర్వహించి ఎటువంటి జూదాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ నూతన సంవత్సర సందర్భంగా మద్యం అతిగా సేవించి వాహనాలు నడిపినా చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గంజాయి లాంటి మహమ్మారిని సేవించిన, డ్రాంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డాగ్ స్క్వాడ్‌తో గంజాయి తనిఖీలు సీఐ





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో బుడుగు బజార్, సంత ప్రాంతంలో సోమవారం నార్కో టిక్ డ్రగ్స్ విక్రయిస్తున్నారని విశ్వసనీయమైన సమాచారంతో ఆయా ప్రాంతాలలో అశ్వాపురం సిఐ గూడ అశోక్ తమ సిబ్బందితో రీనా అనే డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా సోమవారం అశ్వాపురం మండలంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రీన మండలంలో గంజాయి సప్లై చేస్తున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు చెప్పట్టినట్లు ఆయన తెలిపారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో అనుమానిత గంజాయి సేవించే వ్యక్తుల ఇండ్లను గంజాయి దాచిపెట్టేందుకు అవకాశం ఉన్న పొదలు పెరిగివున్న ఖాళీ స్థలల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రీనా తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తదుపరి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని వారికి ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రజలు, యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మండలంలో గంజాయి మూలాలను తొలగించడం కోసం అశ్వాపురం పోలీసులు పటిష్ఠంగా పనిచేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రమేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశం గొప్ప ఆర్థిక నిపుణున్ని కోల్పోయింది

### ఐఎన్ టియుసి సీనియర్ నాయకులు గూడా బాబురావు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** భారతదేశం గొప్ప ఆర్థిక నిపుణున్ని కోల్పోయిందని ఐఎన్‌టియుసి ఇల్లందు సీనియర్ నాయకులు గుడా బాబురావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు అన్నారు. బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో సోమవారం జరిగిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభలోవారు మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసి అనేక ఆర్థిక సంస్కరణ లను ప్రవేశపెట్టి ఆర్థిక దేశ పరిస్థితిని మెరుగుపరిచారని వారు అన్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రిగా ఆయన పని చేసిన సమయంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పి స్వాతి, ఆర్ ఎం కిరణ్, ఏ రాజయ్య, ఎట్టి హరికృష్ణ తుర్కా విజయ్, జే. రాము, చందర్, ఎం రవీందర్, సిహెచ్ విజయకృష్ణ, విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గిరిబాబును పరామర్శించిన కాంగ్రెస్ నేత దొండపాటి వాసు



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని మాచినేని పేట గ్రామంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె మరణించిన విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) గిరిబాబు నివాసానికి వెళ్లి లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మిత్రుడు గిరిబాబును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లాకావత్ రమేష్, కల్లోజి దినేష్, ఈడుపుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల అరుణతార ఎస్కే అజ్గర్‌కు విప్లవ జోహార్లు







**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల సబ్ డివిజన్ కమిటీ సభ్యుడు ఎస్కే అజ్గర్ అనారోగ్యంతో ఆదివారం రాత్రి అకాల మృతి చెందారు. అజ్గర్ మరణ వార్త తెలుసుకున్న సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) శ్రేణులు అక్కడికి చేరుకొని తన భౌతిక కాయంపై పార్టీ జెండా, రెడ్ క్లాత్ కప్పి, పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యాసారపు వెంకన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపందా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ లు మాట్లాడుతూ అజ్గర్ 1992 నుండి ఆనాటి న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ సభ్యుడుగా, గుండాల లోకల్ సెల్ కార్యదర్శిగా పనిచేస్తూ అమరుడు ముక్తార్ పాష అందించిన విప్లవస్ఫూర్తితో అంచలంచెలుగా సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల సబ్ డివిజన్ కమిటీ నాయకుడిగా ఎదిగాడని కొనియాడారు. అజ్గర్ గుండాల ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలలో తనదైన శైలిలో చురుకైన పాత్ర పోషించిన విప్లవ వీరుడని, కూలి రేట్ల పెరుగుదలకు, తునికి ఆకు రేట్లు నిర్ణయించడంలో, పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కాలని కొట్లాడడంలో, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరము పనిచేస్తూ, అనేక నిర్బంధాలని, కేసుల్ని భరించిన గొప్ప విప్లవ కారుడని వారు కొనియాడారు. అజ్గర్ నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన విప్లవోద్యమ నాయకుడని వారు సందర్భంగా అన్నారు. అజ్గర్ అకాల మృతి గుండాల మండల ప్రాంత ప్రజా ఉద్యమాలకు తీరని లోటని,అజ్గర్ కుటుంబానికి రెండు పార్టీలు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజా పందా) రాష్ట్ర నాయకులు నాయిని రాజు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, అరెం నరేష్, గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) జిల్లా, డివిజన్, మండల నాయకులు మాచర్ల సత్యం, ఈసం కృష్ణ, వాంకుడోత్ అజయ్, అజ్మీర బిచ్చా, పెండకట్ల పెంటన్న, పూనెంమంగయ్య, పరిషక రవి, పొడుగు జార్జి, తెల్లం రాజు, పాయం, ఎల్లన్న, మానాల ఉపేందర్, కోడూరి జగన్, బానోత్ లాలూ, మాదాల అశోక్, టియుసిఐ నాయకులు మొక్క నరి, ఐఎఫ్టియు నాయకులు తాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్. హెచ్ఓ శివప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్‌న్యూస్) –**నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్‌హెచ్ఓ కె శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని పలు సూచనలను పాటించవల్సిందిగా విజ్ఞప్తి చేసారు.నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉందని, కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలని సూచించారు. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై నిఘ పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరారు. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకల గురించి ఎవరికి ప్రత్యేకమైన కార్యక్రమాలకు లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని, ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఈవెంట్స్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. డి జె సౌండ్ సిస్టమ్స్ పెట్టి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ, వృద్ధలకు, పేషంట్లకు, గర్భవతులకు, పిల్లలకు ప్రాణహాని కలిగే విధంగా చేసే వారిపై కఠిన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి, వాహనాలను, ఎక్విప్మెంట్ ను సీజ్ చేసి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ప్రజలందరూ పోలీసు వారితో సహకరించి పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## లేళ్ల వెంకటరెడ్డి తొ భేటీ అయిన దొండపాటి శ్రీనివాసరావు(వాసు)

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మంతనాలు

### మండల అభివృద్ధిపై చర్చలు జరిపిన జిల్లా నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి తొ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) సోమవారం నవోదయ కాంప్లెక్స్ లో భేటీ అయ్యారు.ఇరువురు నాయకులు జూలూరుపాడు మండల అభివృద్ధి పై చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా పాలనలొ రానున్న రోజుల్లో మండలానికి చేయాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ మండల అభివృద్ధిపై చర్చించడం జరిగిందని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధమై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో అత్యధిక స్థానాలు గెలుచుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలియ జేయాలని, తద్వారా మండల అభివృద్ధికి చేయుతనివ్వాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో నూతన సంవత్సరంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ రహదారిపై భారీ గుంత

**- ఆందోళనకు గురవుతున్న వాహనదారులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంత ప్రమాదకరంగా మారింది. పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై భారీ గుంత ఏర్పడడంతో వాహన దారులకు ప్రమాదకరంగా ఉంది. సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహన దారుడు గుంతలో పడి అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగా త్రులను తిరువూరు ఆస్పత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత వలన పగలే ప్రమాదాలు జరుగుతుంటే రాత్రి సమయంలో మరిన్ని ప్రమాదాలు, ప్రాణ నష్టం జరిగే అవకాశం లేక పోలేదని స్థానిక ప్రజలు, వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు రహదారిపై ఏర్పడిన గుంతను పూడ్చి జరగబోయే ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.

## ధ్యానంతో జ్ఞానము లభిస్తుంది

**-ధ్యానంతో ఒత్తిడి నుంచి విముక్తి.**

**-విశ్వశాంతి లో ధ్యాన అవగాహన సదస్సు .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ధ్యానముతో జ్ఞానము, క్రమశిక్షణతో కూడిన జీవన విధానము లభిస్తుం దని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదియోగి పరమేశ్వర యోగా అకాడమీ అధ్యక్షులు, యోగా తెరపిస్ట్ చింతకింద రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన విశ్వ శాంతి విద్యాలయంలో ధ్యానము, యోగ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. యోగ సాధన వలన శారీరక ,మానసిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థులచే ధ్యానము, యోగ ముద్రలు చేయించడం ద్వారా అవగాహన కల్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ ధ్యానముతో ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞానము , ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు.

## దేవాలయం 6వార్షికోత్సవ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజ

**- నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలోని గంగారం గ్రామంలోని శ్రీ విజయ గణపతి దుర్గామాత దేవాలయం 6వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంను రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామి రెడ్డి,మండల కాంగ్రెస్ నాయుకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో పాల్గొన్న గోపిశెట్టి వెంకటేశ్వరావు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో కవితా రచయిత గోపిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. శనివారం ప్రపంచ 6 వ తెలుగు రచయితల మహాసభలు విజయవాడ కెబిన్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం రంగారావు బంజార గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గోపి శెట్టి వెంకటేశ్వరరావు ఈ మహాసభలకు ఆహ్వానించారు. పలు వేదికలపై కవిత గానం నిర్వహించడం అనేక సంవత్సరాలుగా తెలుగు కవిత, రచయితల సభలో పాల్గొంటున్నారు. వరసగా నాలుగు సభలలో పాల్గొన్న వెంకటేశ్వం రావుకు మూడవ సభ వేదిక నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల, రాష్ట్రాల నుండి రచయతలు, కవులు, రచయిత్రిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత రచయిత గోపిశెట్టి వెంకటేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్ వి రమణ, విజయవాడ శాసన సభ్యులు సుజన చౌదరి, ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వాహకులు మండలి బుద్ధప్రసాద్, తెలంగాణ శాసన మండలి సభ్యులు ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న ఆచార్య కొలకలూరి ఇనాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనన్న అనుచరుడి పుట్టినరోజు వేడుకలు..

**-ఫోన్ చేసి బర్తేవిశేష్ తెలిపిన రాష్ట్ర మంత్రి శ్రీనన్న**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్30) తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిఎస్ఆర్ యూత్ సింగరేణి మండల అధ్యక్షులు జర్పుల ధోని నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేశారు. అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యముతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దయాకర్ రెడ్డి దీవించారు. ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యక్ర మంలో ఆఫీస్ ఇంచార్జి శ్రీనన్న మేనల్లుడు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఇమ్మడి తిరుపతి రావు,మల్లెల నాగేశ్వరావు సమక్షంలో కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ధోని స్వగ్రా మం పొలంపల్లి గ్రామపంచాయతిలో శ్రీనన్న యువసేన ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసరాలు,బియ్యం పంపిణి చేశారు. గ్రామ సెంటర్ ప్రజల సమక్షంలో కేక్ కటింగ్ చేసి కేక్,స్వీట్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోని గ్రామానికి చేసిన సహాయాసహకారాలు కొనియాడారు. నిండునూరేళ్ళు ధోనికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్,తోగురా శ్రీను,గుగులోత్ బాబు నాయక్,సర్వన్ నాయక్,భద్రు నాయక్,హేమ్లా నాయక్, కిషోర్,రమేష్ నాయక్,కిషన్,టాను, కొట్య,దామ,తేజ,విజయ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**-సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన కనమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డి కి చెందిన ఇంటి నిర్మాణ స్థలంలో సూమారు 6 నేలలు క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కొందరు రాజకీయ నాయకులు ప్రయత్నించగా కనమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి కోర్టు ను ఆశ్రయించగా ఆ రోడ్డు నిర్మాణ వివాదం ప్రస్తుతం సత్తుపల్లి కోర్టులో ఉండగా మరోమారు సోమవారం రేజర్ల గ్రామానికి చెందిన కొందరు రాజకీయ పార్టీ నాయకులు అన్యాయంగా అక్రమంగా సీసీ రోడ్డు నిర్మించేందుకు పోలీస్ బందోబస్తుతో అక్కడకు చేరుకొని రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా మనస్థాపానికి గురి అయిన శ్రీనివాసరెడ్డి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, ఇది గమనించిన స్థానికులు శ్రీనివాస్ రెడ్డిని సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాసరెడ్డి భార్య కుమారుడు ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉన్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## వేద పాఠశాలకు నిత్యవసర వస్తువులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు దంపతుల మనవరాలు పైడిపల్లి గ్రీష్మ సోదరి పుట్టినరోజు సందర్భంగా వైరాలోని వేద పాఠశాల నందు నిత్య అవసర వస్తువులు కూరగాయలను అందించారు అనంతరం వేద పాఠశాల పండితులైన కుమార్ శర్మ శిష్యులు పూజలు నిర్వహించి పైడిపల్లి గ్రీష్మ సోదరిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చింతలపూడి వెంకటేశ్వరరావు సీత దంపతులు లయన్స్ సభ్యులు కన్యధార హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ 2025 నూతన సంవత్సరానికి స్వాగతం.. సైమన్ పీటర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్30)సింగరేణి గ్రామానికి చెందిన ఫెలోషిప్ పాస్టర్ మండల అధ్యక్షుడు సైమన్ పీటర్ అలియాస్ (బట్టు శ్రీనివాసరావు) మండల ప్రెసిడెంట్గా ప్రెసిడెంట్ గా సెక్రెటరీగా, ట్రెజరీగా హిందువులు ఆరుసార్లు వరుసగా గెలుపొందారు. క్రైస్తవులు ముస్లింస్ హిందువులు స్నేహితులు బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి. సైమన్ పీటర్ మండల ప్రజల శ్రేయస్సు కోరుకుని కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి శాఖ పిఆర్టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.. బాలిన వెంకటరెడ్డి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 30) మండల కేంద్రంలోని సింగరేణి మండల పిఆర్టియు శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. జడ్.పి.హెచ్.ఎస్ సింగరేణి పాఠశాల ఆవరణ నందు 2025 సంవత్సరం పిఆర్టియు క్యాలెండర్ ను ఎంఇఓ డి.జయరాజు ,నోడల్ అధికారి శ్రీ కె శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలిన వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ మంగీలాల్ మండల బాధ్యులు కమల,సాల్మన్ రాజ్, కనకరాజు,నరసింహా,సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## సాటి మనిషికి సాయం చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం

**– సుధా కొనకళ్ళ.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సాటి మనిషికి సాయం చేయడంలో ఉండే సంతోషం సరదాలకు ఖర్చు పెట్టడంలో ఉండదని అనువంశిక వైద్యురాలు సుధా కొనకళ్ళ చెప్పారు. కుటుంబాలకు, సమాజానికి తమ వంత సేవ చేసిన వృద్ధులలో కళ్ళలో ఆనందం చూసేలా వాళ్ళకు సేవ చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడంలో ఉండే ఆనందం మరెందులోనూ ఉండదని ఆమె చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి కొత్త సంవత్సరానికి వృద్ధులకు సాయం చేసే కార్యక్రమాలతో స్వాగతం పలుకుతున్న సుధ ఈ సారి కూడా గుడిపాడు వృద్ధ వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమంతో స్వాగతం పలికారు. సుధా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంశనీయమైనవని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యు టీ ఎఫ్ నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ల ఆవిష్కరణ.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–** టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నామవరం ఉన్నత పాఠశాలలో ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు చేతులమీదుగా నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్లు ఆవిష్కరణ చింతకాని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణ తోటకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతూ సాధన కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి నాగేశ్వరరావు వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చగూడెం ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ నేరడ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు కోదుమూరు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు చిన్నమండవ ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు పాతర్లపాడు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజయ్య జగదీష్ పుల్లారావు ఉపేందర్ రామ నరసయ్య సమ్మయ్య కిలారు సురేష్ గరిడేపల్లి శ్రీనివాసరావు పుల్లయ్య గురు ప్రసాద్ ఖాదర్ బాబు గప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ రాజ్యం పాల్గొన్నారు .

## టాలెంట్ టెస్ట్‌లో లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థుల టాలెంట్





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో లక్ష్య టాలెంట్ వివిఎం బంజర్ స్కూల్ విద్యార్థులు ఫస్ట్ ర్యాంక్, థర్డ్ ర్యాంక్ సాధించి రికార్డు సృష్టించారు. ఖమ్మం జిల్లా తెలంగాణ సోషల్ టీచర్ ఫారం వారు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పెనుబల్లి మండలం వివిఎం బంజర్ లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు బొర్రా కాంతి చరిత ఫస్ట్ ర్యాంక్, కుంజా భాను ప్రకాష్ థర్డ్ ర్యాంకును సాధించారు. టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు ప్రతిభను చాటిన విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రతి టాలెంట్ టెస్టులు, వివిధ రకాల పోటీలలో, క్రీడలలో, అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ విజయాలను సొంతం చేసుకుంటున్న లక్ష్య టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని, ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వరుని పలువురు ప్రశంసిస్తున్నారు. వాలెంటెన్స్ లో ప్రతిభను చాటిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఈశ్వర్ అభినందనలు తెలియజేశారు.

# పంచాయతీ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని

**– కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని మాటూరు లో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటికల కృష్ణారావు అధ్యక్షతన క్లస్టర్ ఇన్చార్జులు దారా బాలరాజు, కర్నాటి రామారావు ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూరం శెట్టి కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క మదిర మండలాన్ని అభివృద్ధిలో పరచటంలో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వందల కోట్ల రూపాయలతో లింకు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారన్నారు .ఇందిరమ్మ డైరీ పనులను శరవేగంగా ప్రారంభించి మహిళలను మహా రాణులను చేయాలని ప్రణాళిక రూపొందించారు అన్నారు, దేశంలో ఏ రాష్ట్రాలు చెయ్యని విధంగా తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనేరెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్ల రూపాయల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కార్యచరణ చేపడుతుందన్నారాన్నార. మండలంలోని కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో తిరిగి ప్రజా ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సైదల్లిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించవద్దు

**–నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసు వారి సూచనలు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా మరియు ఆనందంగా జరుపుకునేందుకు కొన్ని ముఖ్యమైన నియమాలు మరియు సూచనలు పాటించాల్సినదిగా ప్రజల అందరికీ పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత మరియు శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని, కింది సూచనలను కచ్చితంగా పాటించగలరు అని తెలియజేశారు . అవి నూతన సంవత్సర వేడుకలు రాత్రి 1:00 గంటలోపు ముగించాలి.వేడుకలు నిర్వహించే ప్రదేశాలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి.మద్యం సేవించి వాహనాలు నడపరాదు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా నిర్వహించబడతాయి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోబడతాయి.బహిరంగ ప్రదేశాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించవద్దు.అధిక శబ్దంతో పాటలు లేదా ఫైర్‌క్రాకర్స్ ఉపయోగించవద్దు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతను కాపాడుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రైవేట్ వేడుకల నిర్వహణలో చట్టాలకు అనుగుణంగా వ్యవహ రించాలి.ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు 100 నంబర్‌కు డయల్ చేసి పోలీసుల సహా యాన్ని కోరండి.మీ చుట్టూ అనుమా నాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.ఈ వేడుకలు ప్రజలందరికీ సంతోషకరమైనవి కావాలి.

మీ బాధ్యతలను మరువకుండా వేడుకలను ఆనందించండి. చట్టాలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవు.మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు! మీ సహకారంతో ఈ సంవత్సరం వేడుకలను విజయవం తంగా నిర్వహిద్దాం అని సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి .కిరణ్ కోరినారు.

## విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు పంపిణీ




**వైరాసూర్యమేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు తో పాటుగా విద్యార్థుల ను వివిధ రంగాల్లో తీర్చిదిద్దే విధంగా విశిష్ట ఫౌండేషన్ సహకరిస్తుందని ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం లీలా లాస్య, రామ్, వేద, సాత్విక అన్నారు. మండలంలోని గరికపాడు ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు 20 వేల రూపాయలు విలువచేసే ఏకరూప దుస్తుల పం పిణీ చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు విద్యార్థులకు అవసరమైన వసత ులు అందిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఇప్పటికే ఎనీమియా తో బాధపడుతున్న వారికి నెలవారి ఆర్థిక సహా యాన్ని అందజేస్తున్నామని వారికోసం బ్లడ్ క్యాంప్ నిర్వహిస్తున్నామని వారు తెలియజేసినారు. ప్రధాన ఉపాధ్యాయులు దొంతె బోయిన సత్యనా రాయణ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న విశిష్ట ఫౌండేషన్ వారిని మండలంలో వివిధ పాఠశాల అభ్యున్నత కోసం కృషి చేస్తున్న పెనుగొండ ఉపేంద్ర రావును వారు అభినందించినారు. ఈ కార్యక్రమంలో విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం లీలా లాస్య, రామ్, వేద, సాత్విక లయన్స్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు ఆర్య వైశ్య మండల ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు, లయన్ కట్ల సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ, కృష్ణఅర్జునరావు, కొండలరావు, రమేష్, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనినారు.

## నూతన సంవత్సర' వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**–: టౌన్ ఎస్ఐ సంధ్య**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ప్రజలు ప్రశాంతమై న వాతావ రణంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని మధిర టౌన్ ఎస్ఐ నారబోయిన సంధ్య ఓ ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి బండి నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో డీజేలు, సౌండ్ సిస్టంలు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి బృందాలుగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# అర్హులందరికీ పథకాలు అందించాలి

## – సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోదేపూడి భవన్ నందు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లెక్కకు మించి హామీలను ఇచ్చి హామీలు అమలులో కోతలు విధి స్తోందని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ అంటూ సగానికి పైగా రైతుల రుణమాఫీ మరిచిపోయిందని రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు తీరని కలలాగా మిగిలిపోతున్నాయి అన్నారు. భూమిలేని పేదలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం. కార్మికుల కనీస వేతనం అమలు నిరుద్యోగ భృతి మాటల్లో చెప్పి ప్రజలను ఊరించడం తప్ప ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని పథకాలను అన్నిటిని అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ పథకాలు అందించాలని. కొద్దిమందికి పథకాలు అందించి ప్రజలందరికీ అందించినట్లు ప్రకటనలు చేయడం విడ్డూరం అని అన్నారు. పత్రికా విలేకరులను ఎన్నికల ముందు ప్రసన్నం చేసుకోవడం కోసం ఇల్లు ఇస్తామని ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హెల్త్ కార్డులని వాగ్దానాలు చేసి వాటిని మరవటం దురదృష్టకరమని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసేందుకు ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. గ్రామాలలో కొంతమంది పథకాల అందిస్తామంటూ పార్టీలోకి రావాలంటూ ప్రజలను ఒత్తిడి చేయడం మరి కొంతమంది డబ్బులు వసూలు చేయడం అధికార పార్టీ నాయకుల పేర్లతో అధికారులు బెదిరించడం సహజంగా జరిగిపోతున్నాయని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని దీనిపై అధికార పార్టీ స్పందించి కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు యువకులు మహిళలపై దృష్టి సారించి మరిన్ని ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ డివిజన్ కమిటీకి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులారు బండి పద్మ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు దివ్వెల వీరయ్య మందా సైదులు పట్టు పురుషోత్తం పయ్యావుల ప్రభావతి పార్టీ మండల కార్యదర్శిలు కిలారి సురేష్ రాచబంటి రాము పడకంటి మురళి మద్దాల ప్రభాకర్ మరియు పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంతోషాల మధ్య న్యూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

## – మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహి ంచుకునే నూతన సంవత్సర వేడుకలకు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తు న్నట్లు ఆమె వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలతో పాటు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే తగు చర్యలు తప్పవన్నారు. రాత్రి 12.30 గంటల వరకు వేడుకలు పూర్తి చేసుకోవాలని ఆ తర్వాత కొనసాగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మన్నారు. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ ఇబ్బందులు పెట్టవద్దన్నారు. డీజేలు పూర్తిగా నిషేధమని వినియోగిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, వీధి దీపాలను పగులగొట్టడం లాంటివి చేయ కూడదన్నారు. ర్యాష్ డ్రైవింగ్‌తో పాటు వాహనాలకు సైలెన్సర్ తీసివేసి శబ్ద కాలుష్యం చేయకూడదన్నారు. మద్యం దుకాణాల నిర్వాహ కులు నిర్ణీత సమయంలో మూసి వేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు కఠినంగా ఉంటాయ న్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారితో పాటు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిబం ధనలు పాటించి పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# గ్రామాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## –పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభ బోనకల్ గ్రామంలో విజయవంతమైంది. గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి అన్నారు. సోమవారం స్థానిక బోనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని పారిశుధ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతములలో మురుగు నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా నీటి పంపులు లేనివారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామంలో వీధి దీపాలు, మంచినీటి, రహదారులకు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడాలన్నారు. గ్రామంలో ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలన్నారు. గ్రామంలోని రైతులు వ్యవసాయ రంగంలో అనేక విప్లవత్మకమైన మార్పులు వస్తున్న నేపథ్యంలో వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పశుగణాభివృద్ధికి పాడి రైతులు కృషి చేయాలన్నారు. ఆ శాఖ అధికారుల సూచనలను పాటించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టె అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, నాయకులు గుండపనేని సుధాకర్ రావు, మరీదు శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, గుగులోతు నాగేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్య, గంగాధర్, మహిళా శిశు సంక్షేమ, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని మృతదేహం.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
చింతకాని రైల్వేస్టేషన్‌లో ఓవ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం జరి గింది. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారించగా యాచకుడిగా గుర్తించారు. మృతునికి సంబంధించిన పూర్తి వివరాలు లభించలేదని జీఆర్‌పీ ఎస్సై పారుపల్లి భాస్కర్‌రావు తెలిపారు. గడిచిన నెలరోజులుగా రైల్వేస్టేషన్ లోనే ఉంటూ బిక్షాటన చేస్తున్నట్లుగా ప్రాథమికంగా నిర్ధారించారు. ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ బృందం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవపరీక్ష అనంతరం దహన సంస్కరణ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# దివ్యాంగులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వ్యాపార నైపుణ్య శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ టీ.వీ.చలమయ్య సూచించారు. ఇటీవల వ్యాపార నైపుణ్య శిక్షణ పొందిన 35 మందికి సోమవారం సర్టిఫికెట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగులు ఈ సర్టిఫికెట్స్ ఆధారంగా ఆయా బ్యాంకుల వద్ద రుణాలు పొంది స్వయం కృషి ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దివ్యాంగుల కు ఇచ్చే శిక్షణ వచ్చే నెల 2 వ తేదీ నుంచి రెండో బ్యాచ్ కు శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు. కావున దివ్యాంగులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఖమ్మంలోని డిప్యూటీ కలెక్టర్, దివ్యాంగుల సంక్షేమ అధికారి ని కలిసి పలు విషయాల పై దరఖాస్తు అందించారు. ఈ కార్యక్రమంలో టెనర్ రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ స్థాయిలో ఫలితాలు సాధించాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు కార్పోరేట్ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చల పతిరావు పేర్కొన్నారు. మండలం లోని నాచేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేతన పౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, పరీక్ష సామాగ్రిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహి ంచవచ్చున్నారు. విద్య ను ప్రోత్సాహిస్తున్న చేతన పౌండేషన్ సేవలను ప్రశంసించారు. అవకాశాలను అందిపుచ్చుకుని దూసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాతలు దొండపాటి సాత్విక్, శ్రీహాస్, ఫౌండేషన్ సభ్యులు సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని, నవీన్, షేక్ రశీద్, వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు – కోటేశ్వరరావు, సురేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి -:వామపక్షాల డిమాండ్

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**

భారత రాజ్యాంగ నిర్మాత నిమ్న కులాల ఆశాజ్యోతి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ పేదల బతుకులు మారడానికి హక్కులు కల్పించడానికి అనేక ప్రజాస్వామ్య విలువలను ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించి భారత ప్రజలకి దిక్సూచిలా తన స్వరంతో పేదలకు అండగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ దేవుడికి మొక్కిన పుణ్యముంటది అంబేద్కర్ కి మోకటం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యానాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ రోజున దేశవ్యాప్త పిలుపులో భాగంగా టేకులపల్లి లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి( చంద్రన్న వర్గం)బానోత్ ఉక్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హెూం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరచడం దేశ రాజకీయ వ్యవస్థను తెలియ జేస్తుందని దేశంలో బిజెపి పోకడలను విషదీ కరిస్తుందని అన్నారు.



అమిత మాట వెనక బిజెపి మత రాజకీయాలు దాగి ఉన్నాయని దేశ ప్రజానీకం అర్థం చేసుకోవాలని వారు కోరారు.అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచి తను నిజస్వరూపాన్ని చాటు కున్నాడని అన్నారు అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని తన కేంద్ర హెూం మంత్రి శాఖకు రాజీనామా చేసి నిజాయితీని చాటుకోవాలని హితువు పలికారు లేనియెడల బిజెపి తన రాజకీయ విధానమేమిటో దేశ ప్రజలు మేధావులు ఆలోచిస్తారని ఆ తదుపరి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అమిత్ షా వైఖరికి వ్యతిరేకంగా దేశ ప్రజానీకం మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు గుగులోతు రామచందర్ .ఎట్టి నరసింహారావు. మాజీ సర్పంచ్ భూక్య కీరియా. పాల్గొన్నారు.

# పార్క్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్‌కు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**–టియుసిఐ ఆద్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలో పార్కులో పని చేస్తున్న కాంట్రాక్టర్ వర్కర్స్ కు గత ఐదు నెలల నుండి వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య మాట్లాడుతూ, ఖమ్మం నగరంలోని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ వాకర్స్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా పార్కులను శుభ్రపరుస్తూ ఖమ్మం జిల్లాకే వన్నె తెస్తున్న కార్మికుల పట్ల కాంట్రాక్టర్ ,కమిషనర్ నిర్లక్ష్యంగా వివరించడం సరైంది కాదు అని,గత ఐదు నెలల నుండి వారికి జీతాలు ఇవ్వకపోవడం వల్ల వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,వారికి అనారోగ్యం వచ్చినప్పుడు హాస్పిటల్ ఖర్చు పిల్లల చదువుకు డబ్బులు లేక ఇబ్బం



దులు గురవుతున్నారని ,కమిషనర్ స్పందించి వెంటనే వారికి జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం నగర ఏరియా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ కే శ్రీనివాస్ బొమ్మకంట రమేష్ యూనియన్ నాయకులు స్వప్న బుచ్చయ్య స్వరూప శిరీష కుమారి పద్మ భవాని తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి నాయకులను అందిస్తున్న ఎస్ఎఫ్ఐ

**–ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వియ్యం బంజర్ లో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు చలమాల నరసింహారావు మాట్లాడుతూ గత 55 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఎంతో మంది విద్యార్థి దశ నుండే నాయకులను తయారు చేసి సమాజానికి అందిస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ లో ఆనాడు పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వరరెడ్డి ఇంకా ఎంతోమంది నాయకులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని గుర్తు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు, విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, పెనుబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తేలూరి భాను, స్వామి,సత్తుపల్లి టౌన్ కార్యదర్శి మల్లూరి సత్య,కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు ఈలప్రోలు మణికంఠ, ప్రేమ్ కుమార్, తల్లాడ మండల కార్యదర్శి బొల్లం కార్తీక్ నాయకులు బాలచంద్ర, భూపతి, త్రివేణి, స్వాతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రత్యేక అధికారిని..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్30)మండలంలోని ఎర్రబోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలో అభివృద్ధి ప్లానింగ్ కార్యదర్శి రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. మండలంలోని గ్రామాలు ప్రత్యేకంగా అభివృద్ధి చేయడం కోసం లక్ష్యంగా ఎంచుకున్న ప్రభుత్వం.మండల ప్రత్యేక అధికారిని ఇరిగేషన్ ఏఈ నాగయ్య గ్రామ సభలో మాట్లాడుతున్న గ్రామాభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిగా పనిచేస్తున్న ప్రత్యేక అధికారులు.మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుమ్మరి నాగేశ్వరరావు సుధాకర్ అంగన్వాడి టీచర్లు కృష్ణకుమారి ఉమాదేవి ఆశా కార్యకర్త సావిత్రి మహిళలు సీతమ్మ ధనమ్మ సత్యవతి జ్యోతి రోజా,సిబ్బంది రాము రమేష్ భాస్కర్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# సూర్య దినపత్రిక కేలండర్ ఆవిష్కరణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**



మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ సూర్య జాతీయ నేటి దినపత్రిక నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న ఆసక్తికరమైన కథనాలు, సమస్యల పరిష్కారం కోసం వార్తలను ప్రచురిస్తున్న పత్రిక సూర్య నేటి దినపత్రిక అని సూర్య యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. . నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలకు శుభాలు, జయాలు, సంతోషాలు, సిరిసంపదలతో ఆయురారోగ్యాలు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా చెన్నయ్య, పెద్దిరాజులు, రాజీవ్ హమాలి సంఘం సభ్యులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయొద్దు..

**–నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు, – డాక్టర్ ప్రియాంక**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –**






మండలంలో ఎవరైనా అర్హత లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక హెచ్చరించారు. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆమె సిబ్బందితో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ప్రథమ చికిత్స కేంద్రం బోర్డుపై ఏర్పాటు చేసిన నిరహకుడి పేరు ముందు డాక్టర్, క్లినిక్ అని ఉండటాని గుర్తించారు. ప్రథమ చికిత్స కేంద్రానికి సంబంధించిన అర్హత పత్రాలను చూపించాలని కోరగా నిరోహకులు అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్ర నిర్వహణకు సంబంధించిన పత్రాలు ఉన్న తర్వాతే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాటుచేసిన బోర్డులో డాక్టర్, క్లినిక్ అని ఉండకూడదని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా దేవీలాల్ నాయక్ నియామకం

**.పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాపాల్వంచ మండలం పాండు రం గపురానికి చెందిన దేవీలాల్ నాయక్ ఎన్నికవడం జరిగింది. నియామక పత్రాన్ని ఎస్టీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవి సోమవారం అందజేశారు. గతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో చాలా చురుకుగా పనిచేయడం జరిగింది అదేవిదంగా గతంలో టీపీసీసీ గా రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రైతుల పక్షనా, నిరుద్యోగుల పక్షనా, విద్యార్థుల పక్షనా, రాస్తారోకోలు, ధర్నా కార్యక్రమాలు చేయడం జరిగిందని దాని ఫలితంగానే ఇవాళ తనకు ఈ పదవి దక్కిందని దేవీలాల్ నాయక్ తెలియజేశారు. అదేవిదంగా ఈపదవి తనపై ఎంతో బాధ్యతను పెంచిందని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాడానికి ఆహర్నిశలు కష్టపతానని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సి ఎం భట్టి విక్రమార్కకి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరావుకి, వైరా నియోజకవర్గం శాసనసభ్యులు రాందాస్ నాయక్ కి, పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య కి,ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్ కి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవికి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేసారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు ముందంజలో ఉంటుంది

**-ఖమ్మం అర్బన్ మండల విద్యాశాఖ అధికారి కె.వి శైలజలక్ష్మి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలో పిఆర్టియు ఎప్పటికీ ముందంజలో ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి కె.వి శైలజ లక్ష్మి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ , నగర పి ఆర్ టి యు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పిఆర్టియు వాల్ క్యాలెండర్లు టేబుల్ క్యాలెండర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసే ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ఆ దిశగా పిఆర్టియు యూనియన్ పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ పిఆర్టియు సంఘాన్ని బలోపేతం చేసినట్లయితే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుట కు సంఘం కి సులభతరం అవుతుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో పి ఆర్ టి యు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డినీ గెలిపించాలని, తద్వారా ఉపాధ్యాయుల సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ మండలం అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, బి రవికిరణ్ నగర శాఖ అధ్యక్షులు కార్యదర్శి పుసులూరి శ్రీనివాసరావు, శాంతా రెడ్డి, నాగిరెడ్డి, వెంకట కుమారి, ఉమా, షమీం, శాంతి, పూనాటి వెంకటేశ్వర్లు, శ్రీదేవి, జ్యోతి, ఉమాదేవి, ముంతాజ్, జీనత్, బిల్కి తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటిన విద్యార్థులు



**బోనకల్, డిసెంబర్ 30 సూర్య (మేజర్ న్యూస్ ):**
ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో తమ ప్రతిభను చాటారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో ముష్టికుంట్ల, బోనకల్, గోవిందాపురం విద్యార్థులు డి. విమల, జి. మనస్విని, సిహెచ్. మహితలు వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచారు. తెలుగు మీడియం విభాగంలో మోటమర్రి, చిరునోముల, గోవిందాపురం పాఠశాలలో చదువుతున్న కే వంశీ, కే వెంకట శివతేజ, ఎస్ ఝాన్సీలు తన ప్రతిభ పాటవాలు ప్రదర్శించి మొదటి మూడు స్థానాలలో నిలిచారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న మేఘన, సుస్మిత, జోషితలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, బోనకల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ లు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. క్రమశిక్షణతో చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ప్రతిభాపాటవ పరీక్షలో నైపుణ్యం కనబరిచిన విద్యార్థులను షైన్ హై స్కూల్ ఉపాధ్యాయురాలు దీపా ప్రసీద, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, నరసింహారావు, శారద, ఝాన్సీ తదితరులు అభినందించారు.

# వివాదంలో ఇండో ఖతర్ భూములు..

**-ఆందోళనలో స్థలం కొనుగోలు దారులు..**
**-అభివృద్ధి పేరుతో మోసం చేశారంటూ నిలదీత**
**-రియల్ లో రాజకీయ జోక్యం**






**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
కొనుగోలు చేసిన భూమిని విల్లాలు కట్టి అభివృద్ధి చేస్తానని చెప్పి మోసం చేస్తున్న పోలిశెట్టి.గిరి ఆగడాలపై స్థలం కొనుగోలు దారులు ఆందోళన చెందుతున్నారు.మండలానికి అతి సమీపంలోనీ ఖమ్మం వైపు వెళ్ళే జాతీయ రహదారి పక్కనే వున్న గ్రీన్ లాండ్స్ వెంచర్ లోని భూములను 2014,2015 సంవత్సరలో అమ్మపాలెం, లింగగూడెం, కొణిజర్ల రెవిన్యూ పరిధిలో గల ఆయా రైతుల వ్యవసాయ భూములను కొనుగోలు చేశామని అట్టి భూములను విల్లాలు నిర్మించి వ్యాపారం చేస్తానని ఒప్పందం చేసుకున్న ఇండొ ఖతర్ ఏండి పోలిశెట్టి.గిరి అట్టి భూమిలో ఏమాత్రం అభివృద్ధి చెయ్యకుండా గిరి తన సొంత ప్రయోజనాలకోసం పనిచేసుకుంటూ మమ్ములను ఇబ్బం దులు పెడుతున్నాడని బాధితులు ముళ్ళ.కిషోర్, గుడవర్తి. నాగేశ్వరావు, కర్నాటి.శరత్, మక్కేన రాము ఆరోపిస్తూ రెండ్రోజుల నుండి అందోళన చెందుతున్నారు.మేము కొనుగోలు చేసిన సమయంలో గిరి అనే వ్యక్తి లేదని హైద్రాబాద్ ఖతర్ ప్రాంతంలో వున్న ఎన్ అర్ ఐ కోటేశ్వరరావు ఇండో ఖతర్ అనే పేరును అర్పి నిర్మించారని తెలిపారు.ఈ మూడు రెవిన్యూ లలో సుమారు 180 ఎకరాలు కొనుగోలు చేసి అందులో ముందుగా10 ఎకరాల భూమి లో అనుకున్న ఒప్పందం ప్రకారం అభివృద్ధి చేయకుండ, విల్లాలు నిర్మించకపోవటంతో మరొక సారి పెద్దల మధ్య పంచాయితీ పెట్టామని 2021 లో నిర్మిస్తానని అంగీకరించిన పోలిశెట్టి.గిరి మాట తప్పి కనిపించకుండా తిరుగుతూ మా ప్రాపర్టీ లో నిర్మించిన ఇండో ఖతర్ కార్యాలయాన్ని తను ఇష్టం వచ్చినట్లు అంగులు ఆర్భాటాలు చేస్తున్నారని దానిపై అభ్యంతం తెలిపామన్నారు. అన్ని విషయాలపై చేచించుకోవటానికి తమ కార్యాలయానికి వెళితే గిరి మనస్సులు మమ్ములను బెదిరిస్తున్నారని దీనిపై ఆదివారం పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.అదే తీరుగా వ్యవహరిస్తున్నారు ఇండో ఖతర్ కార్యాలయంలో పనులను నిలుపుదల చేశామన్నారు.రియల్ లో రాజకీయ రంగు...రియల్ వ్యాపారం ఒప్పందం ప్రకారం సజావుగా సాగిదనుకున్న సమయంలో ఒక్కసారిగా వారిలో వున్న అంతర్గత విభేదాలు తెల్లతేటం అయ్యాయి.రెండ్రోజులుగా కార్యాలయం ముం దు జరుగుతున్న వివాదం అటుగా వెళ్ళే విల్లాలు కొనుగోలు దారులు అవాక్ చెందుతున్నారు. ఇండో ఖతర్ ఏం డి గా చెప్పుకునే పోలిశెట్టి.గిరి వర్సెన్ ముళ్ళ.కిషోర్,నాగేశ్వరావు,శరత్,రాము మధ్య ఏర్పడిన వివాదాలకు ఆజ్యం పోసే విధంగా రాజకీయా బులు ముకుంది.ఇండో ఖతర్ కార్యాలయం వద్ద పోలీసులు ప్రహర..ఇరువర్గాల మధ్య ముదురుతున్న వ్యాపార వివదాం వల్ల గొడవలకు దారితీసే పరిస్థితి వుండటంతో సోమవారం తెలుసుకున్న పోలీసులు కార్యాలయం వద్ద బందో బస్తు చేసారు. ఇరువర్గాల చర్చలు విఫలం కావటంతో మధ్యాహ్నం వెళ్ళిపోయారు.

## భీమా నగదు అందజేత



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని అయ్యవారి గూడెం సహకార సంఘ సభ్యు లైన మామునూరు గ్రామానికి చెందిన షేక్ చిన్న మహబూబ్ సుభాని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మహబూబ్ సుభానికి అయ్యవారి గూడెం సహకార సంఘంలో సభ్యత్వం ఉండడంతో ప్రభుత్వం నుంచి మంజూ రైన 50వేల రూపాయల భీమా చెక్కును సోమవారం డిసిసిబి బ్యాంకు నందు ఆయన భార్య షేక్ అయేషాకి సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివ రావు అందజేశారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూసంఘ సభ్యులైన షేక్ చిన్నమహ బూబ్ సుభాని మృతి బాధాకరమని,కుటుంబ సభ్యులకు సహకార సంఘం,బ్యాంకు సిబ్బంది తరుపున సానుభూతి తెలుపు తున్నామన్నారు. రైతుల పక్షపాతిగా సహ కారసంఘాలుపని చేస్తున్నాయని సహకార సంఘ సేవలు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమములో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ దివ్య ,అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషియర్ మౌనిక,జానీ,సిఈఓ మోహన్ రావు,సొసైటీ సిబ్బంది మురళి,రమణ రెడ్డి,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి!-- ఎస్సై సాయికుమార్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల ప్రజలకు,యువతకు ఎస్సై సాయికుమార్. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలందరూ కొత్త సంవత్సర వేడుకలను శాంతియుతంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపు కోవాలని ఆయన కోరారు. అలాగే డిసెంబర్ 31 రాత్రి రోడ్ల పైన కేకులు కట్ చేసిన, బాణాసంచా కాల్చిన చట్టరీత్యా నేరమని అన్నారు. అయితే అదే రోజున వాహనాల తనిఖీ కూడా నిర్వహిస్తామని ఎవరైనా బైకుల పైన నిబంధనలకు విరుద్ధంగా ఇద్దరి కంటే ఎక్కువ వ్యక్తులు కలిసి తిరిగినా, అలాగే మద్యం తాగి వాహనాలు నడుపుతూ అల్లర్లు సృష్టించినా, ఇతరులకు ఇబ్బందులు గురి చేసినవాహనాలు నడుపుతూ అల్లర్లు సృష్టించినా, ఇతరులకు ఇబ్బందులు గురి చేసిన, అనుమతులు లేకుండా ఒకే చోట గుంపులుగా చేరిన కఠిన చర్యలు తెలిపారు. తీసుకుంటామని. అంతే కాకుండా మద్యం తాగి పట్టుబడినట్లైతే వారి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కేసులతో యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ సాయికుమార్ కోరారు. అలాగే యువత కొత్త సంవత్సరం వేడుకలంటూ విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ రోడ్డు ప్రమాదంలో అనుకోకుండా ఏదైనా జరిగితే వారి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చ వద్దని, ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఇంటివద్దే నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రక్కనే గుంత.... ఆదమరిస్తే అంతే...

**-ప్రమాదకరంగా గుంత...**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక బోనకల్ లోని ఆర్వో బ్రిడ్జి క్రింద ఖమ్మం నుండి జగ్గయ్యపేట వెళ్లే ప్రధాన సర్వీసు రహదారిలో మురికి కాలువపై వేసిన పైకప్పు పక్కకు జరగడంతో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం స్థానికులతో పాటు, బోనకల్ కు వివిధ గ్రామాల నుండి వచ్చే పలు వాహన దారులతో పాటు ఏపీలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, నందిగామ, పెనుగంచిప్రోలు, విజయవాడ లకు వెళ్లే వాహనాలు కూడా ఈ మార్గం గుండా వెళ్లాల్సిందే. పగలు,రాత్రి రద్దీగా ఉండే ఈ రహదారిపై ఆదమరిచి ఎవరైనా వాహనం నడిపితే ప్రమాద బారిన పడక తప్పదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులను శర వేగంగా పూర్తి చేయాలి

**-ఎంపీడీఓ.యం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
అభివృద్ధి పనులను ప్రతీ గ్రామంలో శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ.యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.గత నెలలో జరిగిన సమావేశంలో వచ్చిన అంశాల పై వాటి పరిష్కారాల ను అడిగి తెలుసుకున్నారు.శాఖల వారీగా సమీక్ష చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖల పనులను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్త్రీ క్యాంటీన్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులలో వేగం పెంచాలని సూచించారు.పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వసతి గృహాలలో విద్యార్థులకు అందించే మెనూ కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం ను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు.కె. రామారావు,కుమారి,అశోక రాణి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం పన్ను నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

**సయ్యద్ షౌకత్ అలీ, రాష్ట్ర అధ్యక్షుడు, టిఎస్పిటిఎ**

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** ఉపాధ్యాయులను ఆదాయం పన్ను చట్టం నుంచి పూర్తిగా మినహాయించాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టిఎస్పిటిఎ) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కొత్తగూడెంలో జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.హెచ్ జవహర్ బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయ వృత్తి ఆదాయాన్ని ఆర్జించే వృత్తిగా చూడకుండా, జాతిని నిర్మించే పవిత్రమైన వృత్తి గా పరిగణించాలని, ఉపాధ్యాయ వృత్తికి ఉన్న విశిష్టత, ప్రాధాన్యత రీత్యా, ఇప్పటికే పలు దేశాల్లో ఉపాధ్యాయులను ఆదాయం పన్ను చట్టం నుంచి పూర్తిగా మినహాయించారని, గురు బ్రహ్మ గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః అంటూ, దేవునిగా కొలిచే మన దేశంలో ఆ పలుకులు అలంకార ప్రాయంగా, నినాదాలుగా మాత్రమే మిగిలిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయ వృత్తిపై ఏ మాత్రం గౌరవం ఉన్నా, వెంటనే ఉపాధ్యాయులను ఆదాయం పన్ను చట్టం నుంచి పూర్తిగా మినహాయించి తన చిత్తశుద్ధిని నిరూపించాని షౌకత్ అలీ కోరారు. గడిచిన పదకొండు సంవత్సరాలుగా అచ్ఛేదిన్, సబ్కాసాత్–సబ్కా వికాస్ అంటూ నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉపాధ్యాయ, ఉద్యోగులకు అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తూ మోసం చేస్తోందని, ఆదాయం పన్ను స్లాబ్ ను పెరిగిన ద్రవ్యోల్బణం, జీవన వ్యయం లను పరిగణనలోకి తీసుకొని ఒక్క పైసా కూడా పెంచకుండా, వేతన జీవుల నడ్డి విరిచి వసూలు చేస్తోందని ఆయన విమర్శించారు. ఉద్యోగుల పై కర్కశ విధానాన్ని అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రజల రక్తం,మాంసాలను పీల్చి, పిప్పి చేస్తున్న కార్పొరేట్ సంస్థలకు పది లక్షల కోట్ల రూపాయలు ఋణాన్ని మాఫీ చేసిందని, అదే నిజాయితీగా పన్నులు చెల్లించే ఉద్యోగులకు ఆదాయం పన్ను స్లాబ్ ను పెంచడానికి మనసు అంగీకరించడం లేదని ఆయన వాపోయారు. ఇటువంటి ఉద్యోగ వ్యతిరేక విధానాలకు పోరాటాలకు సిద్ధం ఉండాలని ఆయన కోరారు. సంక్షేమ రాజ్యం అంటే పెరిగిన ద్రవ్యోల్బణం నియంత్రణ మరియు పన్నులు తగ్గింపులు మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. కానీ దానికి భిన్నంగా పన్నుల భారం ప్రజలపై విపరీతంగా మోపుతూ నిరంకుశ విధానాలను అవలంభిస్తోందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యొక్క నియంతృత్వ విధానానికి పరాకాష్టగా , నేడు మానవుల కనీస అవసరాలు తీర్చే త్రాగే నీరు పై కూడా పన్నులు విధిస్తూ, జీవించడమే దుర్లభం గా మార్చి వేసిందని షౌకత్ అలీ ఆందోళన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యాభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని, ప్రతి పాఠశాలలో పిఎస్ హెచ్ఎం లతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ప్రాథమిక విద్యకు




అవరోధంగా ఏర్పడిన ఎఫ్ ఎల్ ఎన్ విధానాన్ని తొలగించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏ లను ఏక మొత్తంలో మంజూరు చేయాలని, అలాగే 50% ఫిట్ మెంట్ తో కొత్త పిఆర్సీని ఆమోదించి ఐఆర్ తేదీ నుంచి నగదు రూపంలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరవై ఐదు వేలమంది ప్రాథమిక ఉపాధ్యాయులకు శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పించేందుకు మరియు తమ సమస్యల్ని వినిపించేందుకు శాసనమండలిలో ప్రాథమిక ఉపాధ్యాయులకు 6 ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తూ శాసనసభ లో తీర్మానం చేయాలని, 24 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ఎస్జీటీ లకు మరియు ఆరు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లకు గెజిటెడ్ హోదా కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన విద్యాకమీషన్ విద్యా హక్కు చట్టాన్ని అపహస్యం చేస్తూ, దానిని కాలరాసే విధంగా ప్రకటనలు గుప్పిస్తోందని, ముఖ్యమంత్రి దానిపై దృష్టి సారించి అటువంటి ప్రకటనలు నియంత్రించాలని ఆయన కోరారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడటంతో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని, దానిని ముఖ్యమంత్రి విస్మరించకూడదని ఆయన కోరారు. గత పదేళ్లుగా పాలాభిషేకాలు చేసిన నాయకులను దూరంగా ఉంచాలని లేకపోతే ఉపాధ్యాయుల్లో వ్యతిరేకత వస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో జిల్లా నాయకులు కె.హెచ్.జవహర్ బాబు,కె మంగా, రజియా, బి మోతిలాల్, షేక్ మహమూద్ పాషా, డి రాధ, విజయలత, బి స్వామి తదితరులు ప్రసంగించారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు.

**జిల్లా శాఖ ఏకగ్రీవం**

స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొంది, నియమావళి ప్రకారం పూర్వ అధ్యక్షుడి రాజీనామాతో రద్దైన కార్యవర్గం స్థానంలో రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకాంతంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు కె హెచ్ జవహర్ బాబు, ప్రధాన కార్యదర్శి బి మోతిలాల్, మహిళా అధ్యక్షురాలు కె మంగా, ఉపాధ్యక్షులు కె నాగేశ్వరరావు, బి శోభారాణి, కె రామారావు, మహిళా ప్రధాన కార్యదర్శి రజియా బేగం, కార్యదర్శులు ఎ రఘుపతి, ఎస్ రాజమౌళి మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైనారు. కొత్త కార్యవర్గం తో రాష్ట్ర అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు.

# డబల్ బెడ్ రూమ్‌ల పట్ల అధికారులు స్పష్టత ఇవ్వాలి

**డబల్ బెడ్ రూములు, ఇందిరమ్మ ఇండ్ల అర్హతపై అయోమయంలో లబ్ధిదారులు**

**లబ్ధిదారులకు మంజూరు పత్రం ఇవ్వకుండా మోసం చేసిన అధికారులు**

**తక్షణమే డబల్ బెడ్ రూల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి**

**పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూముల నిర్మాణం లబ్ధిదారులకు అందని ద్రాక్షగా మారిందని తక్షణమే డబల్ బెడ్ రూమ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం వార్డులో జరిగిన లబ్ధిదారుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ల ఎంపిక కేవలం ఎన్నికల కోసం చేసినట్లుగానే ఉందని నిర్మాణాలు పూర్తిగా కాకుండానే డ్రా ఎలా తీసిచ్చారో అయోమయంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులను ఎంపిక చేసాక వారికి ఎలాంటి ధ్రువపత్రం ఇవ్వకుండా కాగితాల మీద నెంబర్లు వేసి ఇవ్వటం లబ్ధిదారులను మోసం చేసినట్లు కాదా? అని వారు అధికారులను ప్రశ్నించారు. నిర్మాణాలు పూర్తి కాకుండా అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇల్లులకు సర్వే నిర్వహిస్తున్నారని ఈ ఈ



సర్వేలో ఇందిరమ్మ ఇల్లులకు అర్హత ఉంటుందా? లేదా? డబల్ బెడ్ రూమ్లు పూర్తయి చేసి చేతికి అందుతుందా? లేదా? అనే సందిగ్ధంలో లబ్ధిదారులు మదన పడుతున్నారని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ తప్పిదాన్ని సరిచేసి ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరిగేలా డబల్ బెడ్ రూమ్ నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు ఫలానా టైం వరకు అందజేస్తామని లబ్ధిదారులకు జిల్లా అధికారులు భరోసా ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే మన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారు కూడా డబల్ బెడ్ రూమ్ ల సమస్యను ప్రజా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారని లబ్ధిదారులకు తెలిపారు. ఈ సమావేశంలో డబల్ బెడ్ లబ్ధిదారులు డి హేమలత ,డి నాగమణి, గడిదాస్ కుమార్ స్వామి, వేల్పుల స్వరూప, నాజియా, ఆసియా, నసిం, భరత్, ఎల్లమెల్లి సత్యనారాయణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నులకు దేశ సంపద దోచిపెట్టడమే బిజెపి లక్ష్యం

**అంబేద్కర్ అవమానపరిచిన అమిత్ షా కు కేంద్రమంత్రిగా కొనసాగే అర్హత లేదు**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**

**పినపాక, సూర్య (మేజర్న్యూస్) –** సంపన్నులకు దేశ సంపద దోచిపెట్టడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. సోమవారం పినపాక మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ



బయ్యారం క్రాస్ రోడ్ లో నిరసన తెలియజేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన నినాదాలు చేశారు. పార్లమెంట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అమిత్ షా వ్యాఖ్యలు మనువాద సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు నష్టం కలిగించే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, పార్లమెంట్ సాక్షిగా అమిత్షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిచే విధంగా దిగజారి మాట్లాడారని మండిపడ్డారు. ఎలాంటి రాజ్యాంగ వ్యతిరేకి హోం శాఖ మంత్రిగా కొనసాగి అర్హత లేదన్నారు. దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వ జోక్యం వద్దని, హిందువులే అధిపతులుగా ఉండాలని ప్రచారం చేస్తున్న మతోన్మాదులు చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, నట్టి శంకరయ్య, మడివి జోగయ్య, పాయం శంకర్, బాడిష నరసయ్య, దడిగల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవు

**సీఐ వెంకటేశ్వరరావు**

**పినపాక, సూర్య (మేజర్న్యూస్) –** ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎవ్వరూ డీజే లు వినియోగించరాదని,రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయడం రోడ్లపై కేకులు కట్ చేయడం లాంటివి చేయరాదని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం ఆయన ఈ



బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిపై చట్టపరంగా చర్య తీసుకుని జైలుకు పంపబడటం తో పాటు వాహనాలు సీజ్ చేయబడునని హెచ్చరించారు. ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ఈవెంట్ పర్మిషన్ ఇవ్వలేదు కనుక ప్రజలందరూ వారి వారి ఇళ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవలెనన్నారు.నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గస్తీ నిర్వహించే పోలీసులకు సహకరించి వారి సూచనలు పాటించగలరన్నారు.నూతన సంవత్సర వేడుకలు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదని ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘించిన చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని, అదేవిధంగా శాంతి భద్రతల విషయమై ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 100 కి ఫోన్ చేయగలరన్నారు.

# నల్గొండ సభకు భారీగా తరలి వెళ్లిన సిపిఐ శ్రేణులు

**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్న్యూస్) –** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యమాల పురిటిగడ్డ నల్గొండలో నిర్వహించినటువంటి బారీ బహిరంగ సభకు ఆళ్ళపల్లి



మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి సోమవారం భారీగా సీపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు బారీగా తరలి వెల్లారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ పేదవాడు ఉన్నంతవరకు సిపిఐ పార్టీ ఉంటుందని ప్రతి పేదవానికి గూడు ఉచిత విద్య ఉచిత వైద్యం పనికి తగ్గ వేతనం అందించే వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని. ప్రతి పేదవానికి అన్ని సౌకర్యాలు సాధించడమే సిపిఐ పార్టీ లక్ష్యమన్నారు. అధికారం లేకపోయినా 100 సంవత్సరాలు పేదలతో మమేకమై వారి పక్షాన నిలబడి అనేక సమస్యల పరిష్కారంలో సిపిఐ చెరగని ముద్రగా నిలిచిపోయిందన్నారు. ఎన్నో పార్టీలు పుట్టి అధికారం అనుభవించి అధికారం కోల్పోయిన తర్వాత కాలగర్భంలో కలిశాయని అప్పటికి ఇప్పటికీ ప్రజా హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న పార్టీ సిపిఐ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఆళ్లపల్లి మండల కార్యదర్శి గొగ్గల కృష్ణయ్య, గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ ,సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, వజ్జ పగడయ్య, సిపిఐ మండల నాయకులు ఎస్కె రహీం, సురేందర్, వెంకటేశ్వర్లు, శ్రీరామ్, సమ్మయ్య, శివ, కృష్ణ, సూర్యనారాయణ, కండె రాంబాబు, రామ్మూర్తిచారి, మల్లయ్య, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖమంత్రి అమీత్‌షాని
# మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి
### వామపక్ష ఆధ్వర్యంలో అమీత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం



**దమ్ముపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** రాజ్యాంగ రూపకర్త ప్రపంచ ప్రఖ్యాత మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్దేశించి రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం లోని. హోం శాఖ మంత్రి. అమీత్ షా చేసిన వ్యాఖ్యలు కు. నిరసనగా వెంటనే అమీత్ షాను మంత్రి వర్గం నుండి బర్త్ రఫ్ చేయాలని వామపక్షాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దమ్ముపేట పట్టణంలో నిరసనగా ర్యాలీ నిర్వహించి అమీత్ షా దిష్టిబొమ్మ దహనం చేస్తుంటే దమ్ముపేట పోలీసులు అడ్డగించి దిష్టిబొమ్మ పోలీసులు లాక్కెళ్లారు. దమ్ము పేట మండలకేంద్రంలో. వామపక్ష పార్టీలు. జాతీయ స్థాయిలో యిచ్చిన పిలుపులో భాగంగా దమ్ముపేట మండలములోని వామపక్షాలు సిపిఎం పార్టీ. సిపిఐ ఎం ఎల్ ప్రజాపంధా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పోలీసుల జులంనశించాలని వామపక్ష నాయకులు కార్యకర్తలు నిరసనగా నినాదాలు చేశారు. తరువాత సిపిఎం మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాములు. మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచి కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన అమిస్తాన్ వెంటనే మంత్రివర్గం నుండి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు, ఆరుకట్ల రాంప్రసాద్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రైతు సంఘం డివిజన్ నాయకులు పందూరి వీరబాబు, జుంజునూరి ముక్తేశ్వరి, గంగాధర నాగమణి, జుంజునూరి నాగరాజు, రకాల అనిల్ కుమార్, గంగాధర రాఘవులు, సిపిఎం పార్టీ నుండి కొలికి పోగు ప్రశాంత్, మళ్ళా సత్యం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుండి గుల్ల సత్యవతి, సుజాత, వెంకాయమ్మ ఫ్యాక్టరీ సత్యవతి, మాధవి, ఆశ, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ కుట్టు మిషన్ల స్వాహాపై విచారణ చేపట్టాలి
### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్‌న్యూస్)–** పేద మైనారిటీ మహిళలకు ఆర్థిక స్వావలంభన దిశగా ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లను స్వాహా చేసిన వారిపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టి నింధితులను కఠినంగా శిక్షించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో కోరారు.గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి వంద చొప్పున పేద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేసి, లబ్ధిదారుల జాబితా రూపొందించారని అనంతరం ఎన్నికల కోడ్ నేపధ్యంలో ఒక్క పినపాక నియోజకవర్గం తప్ప మిగిలిన నాలుగు నియోజకవర్గాలలో పంపిణీ చెయ్యలేదని, ప్రభుత్వం నుండి వచ్చిన కుట్టు మిషన్లను అధికారులు స్థానిక ఎంపిడీఓ, ఆర్.డి.ఓ కార్యాలయాలలో భద్రపరచియుండగా, దురదృష్టవశాత్తు అశ్వారావుపేట ఎంపిడీఓ కార్యాలయంలో భద్రపరిచిన 100 కుట్టు మిషన్లలో సుమారు 18 కుట్టు మిషన్లు మాయమైనట్లు, వాటి విలువ సుమారు రూ. 1లక్ష 80వేలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కావున అధికారులు మాయమైన కుట్టు మిషన్లు ఎక్కడున్నాయో గుర్తించి, మాయం చేసిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుని ఇంటి దొంగల పనిపట్టాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారులకు లేఖ రాస్తున్నట్లు యాకూబ్ పాషా తెలిపారు. అదే విధంగా జిల్లా లోని మిగిలిన నియోజకవర్గాల్లో కూడా సమగ్ర దర్యాప్తు చేసి ప్రభుత్వం అందించిన కుట్టుమిషన్లు సరిపడ ఉన్నాయా లేదా అన్నది తేల్చాలని కోరారు.

# సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ తరగతులు



ప్రారంభించిన సేవాసమితి అధ్యక్షురాలు జి.మధురవాణి షాలెంరాజు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లిలోని జలగంనగర్ కాలనీ, పీవీనరసింహారావు కాలనీలో నిరుద్యోగ మహిళలు, గృహిణులు సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ తరగతులను సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు జి.మధురవాణి షాలెంరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు, గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థికలబ్ధిని చేకూర్చుకోవాలన్నారు. వారు ఈ శిక్షణ తరగతులకు శ్రద్ధగా క్రమశిక్షణతో, ఆసక్తితో హాజరై నేర్చుకోవాలని, నేర్చుకోవడమే కాకుండా ఇతరులకు కూడా నేర్పించి స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించాలని తెలియజేశారు. సింగరేణి సంస్థ మీకు అందిస్తున్న ఈ ఉచిత వృత్తి శిక్షణ సేవలను సద్వినియోగం చేసుకొని స్వయంకృత ఉపాధిని పొంది ఆర్థిక లబ్ధిని పొందవలసిందిగా సేవా సభ్యులకు తెలిపారు. అలాగే గత ఆర్థిక సంవత్సరంలో కోర్సులు కంప్లీట్ చేసిన అభ్యర్థులకు ఎగ్జామ్ నిర్వహించారు. అందులో ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమములో భవాని రవీందర్, జే.వి.ఆర్ ఓ.సి సీనియర్ పిఓ కె.దేవదాస్, నాగలక్ష్మి జలగం నగర్ మున్సిపల్ కౌన్సిలర్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్ శిక్షణ తరగతులు ఇచ్చు ఫ్యాకల్టీ, శిక్షణ తరగతులు నేర్చుకునే వారు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## టేకులపల్లి చర్చిలో ప్రభుత్వం క్రిస్టమస్ విందు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని చర్చిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టమస్ సందర్భంగా ఇచ్చిన కానుక విందును సోమవారం నిర్వహించినట్లు పాస్టర్ అధ్యక్షులు బి జాన్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ గుగులోతు రామచందర్, జనరల్ సెక్రటరీ పాస్టర్ టి బోయాజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకుని జరుపుకోవడం సంతోషకరమ న్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పాస్టర్స్, సిస్టర్స్ లు, ప్రెసిడెంట్ పాస్టర్ బి జాన్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ గుగులోత్ రామచందర్, జనరల్ సెక్రెటరీ, పాస్టర్ టి బోయాజ్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ పి అబ్రహాం, కోశాధికారి పాస్టర్ డి హానోకు, పాస్టర్ బి దేవరాజ్, కార్యవర్గ సభ్యులు సీనియర్ పాస్టర్ దావీదు, పాస్టర్ వాగబోయిన మార్కు, రెడ్డయ్య కమలాకర్, అబ్రహాం, దానియేలు, సుమంత్ పాల్, సిమోన్ పేతురు మార్కు, తిమోతి మోసే, ప్రేమ రాజ్, జాన్ ఫిట్టర్, స్టీవెన్ శ్యాంబాబు, రాజ్ కుమార్, సిస్టర్ స్వతంత్ర మేరీ, సోనీ, సారా కుమారి,లుదియా పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం పిల్లలకు ప్రేమతో పెట్టాలి





మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎడ్యుకేషన్ సొసైటి సెక్రటరీ శ్రీనివాస్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** నాణ్యమయిన భోజనం పిల్లలకు ప్రేమతో పెట్టాలని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండ శ్రీనివాస్ ఆదేశించడం పాఠశాల యాజమాన్యాని ఆదేశించారు. సోమవారం సింగరేణి కొత్తగూడెం పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఎలా ఉంది, సాంబారు ఎలా ఉంది అని పరిశీలించారు. అన్నము మెత్తగా అవుతుందని గమనించి, బియ్యంలో ఏమయినా పురుగు వస్తుందా అని చూసి, సాంబారులో కందిపప్పు పరిమాణం పెంచినట్లయితే ప్రోటీన్ వస్తుందని సూచించారు. పిల్లలకు ప్రేమతో, శుభ్రతతో, రుచికరంగా, ఉప్పు కారం సరిపడా వేసి వండి పెట్టాలని, పిల్లలతో పాటు భోజనం చేశారు. ప్రతి పాఠశాలలో కూడా అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.

# నిరాడంబర పరిపాలన దక్షుడు మన్మోహన్ సింగ్– పులి సైదులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** నిరాడంబరుడు బహుముఖ ప్రజ్ఞాశాలి పరిపాలన అధ్యక్షుడు మన్మోహన్ సింగ్ అని ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి సైదులు అన్నారు. సోమవారం సాయంత్రం సంజయ్ నగర్ లో బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ ఆయన స్వాతి అధ్యక్షతన జరిగిన స్వర్గీయ భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ జరిగింది. ఈ సభలో పులి సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పది సంవత్సరాలు దేశ ప్రధానిగా పరిపాలించిన మన్మోహన్ సింగ్ అనేక ఆర్థిక సంస్కరణ లు తీసుకువచ్చిన మహోన్న వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచ దేశాలు ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతూ అనేక అవస్థలు పడుతున్నప్పటికీ భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉండి ప్రపంచ పటంలో భారతదేశాన్ని మేటిగా నిలబెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కె దక్కుతుందన్నారు. రిజర్వ్ బ్యాంకు గవర్నర్గా దేశ ప్రణాళిక సంఘానికి చైర్మన్గా, ఆర్థిక మంత్రిగా దేశ ప్రధానిగా అనేక పదవులు పొందినప్పటికీ నిరాడంబరంతో తన పదవులకు వన్నెతెచ్చిన ఘనశాలి అని అన్నారు. మన్మోహన్ సింగ్ చూపిన బాటలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గూడ బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ పోశం, మాజీ సర్పంచ్ పాయం స్వాతి, మండల నాయకులు అరెం కిరణ్, అరకాల రాజయ్య, ఎట్టి హరికృష్ణ, తూర్క విజయ్, జె.రామచందర్, ఎం.రవీందర్, సిహెచ్.విజయ, కృష్ణ, విజయేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ స్మైల్'-XI కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, అక్రమ రవాణా కు గురైన చిన్నారులను రక్షించి,వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న 'ఆపరేషన్ స్మైల్'-XI కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరి అన్నారు. 2025 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పదకొండవ 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, కార్మిక, విద్య మరియు ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, NGO అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ మాట్లాడుతూ... బాలకార్మికులు, చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించాలన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని? అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్ల (మహిళా అధికారితో సహా)తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేస్తున్నట్లు అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ తెలిపారు. మైనర్లను ఇంటి పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి....

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి. మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 20 లోగా పెండింగ్ ఉపకార వేతన దరఖాస్తు ఫారాలు అందించాలి...

## –జిల్లా బి.సి. అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, యూనివర్సిటీ ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు 2017-18 నుండి 2023-24 సంవత్సరాల వరకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను జనవరి 20లోగా అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్ లో రెండవ అంతస్తులో ఉన్న జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను అందజేయాలని, ట్యూషన్ ఫీజులకు సంబంధించి చాలా అప్లికేషన్లు నో-ఫీజు అని ఈ-పాస్ వెబ్ సైట్లో చూపించడం జరుగుచున్నదనీ, కళాశాలల యాజమాన్యం వారు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో, పియంయు సెంటర్ లో సంప్రదించి ఫీ-స్ట్రక్చర్ ను ఈ-పాస్ వెబ్ సైట్లో అప్డేట్ చేయించుకోవాలని, ఫీజు స్ట్రక్చర్ ను అప్డేట్ చేయని కళాశాలలకు ట్యూషన్ ఫీజు రాకపోతే సంబంధిత కళాశాలల యాజమాన్యం వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, అట్టి వారిపై శాఖాపరమైన చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని జి. జ్యోతి ఆ ప్రకటనలో తెలిపారు.

# క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ కొరకు జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలి...

## –జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవిబాబు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులలో మార్చి 2020 సంవత్సరం నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ సత్తుపల్లి, మధిర, తిరుమలయపాలెం ఏరియా ఆసుపత్రిలలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు ఒక వేయి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జనవరి 6 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబేద్కర్ సంఘం వ్యవస్థపక సభ్యులు యాకూబ్ మృతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి (కారేపల్లి డిసెంబర్30) మండల అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక సభ్యులు, ప్రముఖ కోడిగుడ్ల వ్యాపారి బత్తుల యూకూబ్( 58) సోమవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన పరిస్థితి విషమించి మృతి చెందారు ఆయన భార్య రోజామణి అంగన్‌వాడీ టీచర్, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని అంబేద్కర్ సంఘం నాయకులు చెవుల వెంకటేశ్వర్లు ,ఆదెర్ల రాములు, జీవన్‌లాల్ యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న, ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు, తురక నారాయణ లు సందర్శించి నివాళ్లు అర్పించారు.